# వీరభద్రస్వామి ఆలయంలో మంత్రి పూజలు



2 లో


# సూర్య

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

బుధవారం | 5 | జూన్ | 2024 | పేజీలు : 10













### వరంగల్, మహబూబాబాద్ పార్లమెంట్ స్థానాల్లో కాంగ్రెస్ ఘన విజయం

### కాంగ్రెస్ కంచుకోటగా ఉమ్మడి వరంగల్ జిల్లా

### ప్రతి రౌండ్‌లో అధిక్యం

### కారు కేడర్ పరేషాన్

### కాంగ్రెస్ పార్టీలో జోష్ నింపిన ఫలితాలు

### ఓరుగల్లులో సీన్ రివర్స్





# క్లీన్ స్వీప్...















హనుమకొండ సూర్య ప్రతినిధి, జూన్ 04, మేజర్ న్యూస్: ఉమ్మడి జిల్లాలో హస్తం హవా కొనసాగింది. ఉమ్మడి జిల్లాలోని వరంగల్, మహబూబాబాద్ రెండు పార్లమెంట్ స్థానాలలో కాంగ్రెస్ క్లీన్‌స్వీప్‌తో తన సత్తా చాటుకుంది. మంగళవారం నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపులో హస్తం పార్టీ అభ్యర్థులు కడియం కావ్య, పోరిక్ బలరాంనాయక్‌లు భారీ మెజార్టీ సాధించి విజయం సాధించారు. కౌంటింగ్ మొదలైనప్పటి నుంచి ఆధిపత్యం కనబర్చిన కాంగ్రెస్ అభ్యర్థులు ఘన విజయం సాధించారు. ఎన్నికల కౌంటింగ్‌లో అద్యంతం హస్తం హవానే కొనసాగింది. ఓట్ల లెక్కింపు సగం

మిగతా 2లో..

# క్లీన్ స్వీప్...





మొదటి పేజీ తరువాయి..

రౌండ్స్ పూర్తికాగానే ఫలితాలు తేలాయి. దీంతో కాంగ్రెస్ పార్టీలో జోష్ నెలకొంది.

## ప్రతి సెగ్మెంట్‌లోను ....

వరంగల్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్ లో వరంగల్ తూర్పు లో బిజేపి కి మెజార్టి వచ్చిన మిగితా ఆరు సెగ్మంట్ లో కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య కు భారీ మెజార్టి వచ్చింది. భూపాలపల్లి సెగ్మంట్‌లో 42 వేల 686, వరంగల్ వెస్ట్ లో 2వేల 4వందల 84 , పాలకుర్తిలో 56,883 వర్ధన్నపేటలో 333, 693, పరకాల 31, 412, ఘన్పూర్‌లో 56, 980 మెజార్టి కలిపి కడియం కావ్య 2,18,077 ఓట్లు రాగా పోస్టల్ బ్యాలెట్ 5728 కలిపి మొత్తం 2,23, 805 మోజార్టి తో కడియం కావ్య గెలుపొందారు.అదేవిధంగా మహబూబాబాద్ పార్లమెంట్ సెగ్మంట్ పరిధిలో 1108984 ఓట్లు పోల్ కాగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బలరాంనాయక్‌కు 612774, బీఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవితకు 263609, బిజేపి అభ్యర్థి సీతారాంనాయక్‌కు 110444 ఓట్లు పోల య్యాయి. మహబూబాబాద్ నుండి బలరాంనాయక్ 350358 ఓట్లతో తన సమీప అభ్యర్థి మాలోత్ కవితపై గెలుపొందారు. బలరాంనాయక్ కౌంటింగ్ ప్రారంభమైన తొలి రౌండ్ నుండి అధిక్యంలో కొనసాగుతూ వచ్చారు. చివరికి భారీ మెజార్టితో విజయం సాధించారు. ఇక్కడ బిజేపి అభ్యర్థిగాఆ బరిలో దిగిన అజ్మీరా సీతారాం నాయక్ మూడో స్థానానికి పరిమితమయ్యారు.



## సీన్ రివర్స్....

గతంలో వరంగల్, మహబూబాబాద్ ఎంపి స్థానాలను బీఆర్ఎస్ గెలుచుకున్నాయి. రెండు పర్యాలు బీఆర్ఎస్ అభ్యర్థులే గెలు పొందారు. మొన్నటి కి మొన్న వరంగల్ ఎంపి పసునూటి దయాకర్ రావు ఎన్నికల ముందు బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ పార్టీ లో చేరారు. సిట్టింగ్ ఎంపి అయిన ఎం. కవిత కు మహబూబాబాద్ ఎంపి టికెట్ ఖరారు చేశారు. ఇప్పుడు సీన్ రివర్స్ అయింది. ఇప్పుడు వరంగల్, మహబూబాబాద్ ఎంపి స్థానాల నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య, పోరిక్ బలరాంనాయక్ లు భారీ మెజార్టితో విజయం సాధించారు. ప్రస్తుత విజయంతో కాంగ్రెస్ ఉమ్మడి జిల్లాలో తిరుగులేని పార్టీగా అవతరించింది.

## కాంగ్రెస్ కోటగా...

ఒకప్పుడు వరంగల్ ఉమ్మడి జిల్లా కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉంది. 2018 లో జరిగిన అసెంబ్లీ , పార్లమెంట్ ఎన్నికల్లో ఉమ్మడి వరంగల్ జిల్లా లోని 10 అసెంబ్లీ సెగ్మంట్ , రెండు ఎంపి సెగ్మంట్ స్థానాల్లో బీఆర్ఎస్ పార్టీ విజయం సాధించింది. హస్తం పార్టీలో ములుగు నుండి ధనసరి సీతక్క, భూపాలపల్లి నుండి గండ్ర వెంకటరమణారెడ్డిలు మాత్రమే గెలుపొందారు. మిగితా స్థానాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు గెలుపొందారు. సీన్ రివర్స్ కావడంతో బీఆర్ఎస్ నుండి జనగామ నుండి పల్లా రాజేశ్వర్ రెడ్డి స్టేషన్ ఘన్పూర్ నుండి కడియం శ్రీహరిలు గెలుపొందారు. అయితే స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఇప్పుడు జరిగిన వరంగల్ మహబూబాబాద్ లోక్ సభ ఎన్నికల్లో కడియం కావ్య, బలరాంనాయక్లు హస్తం పార్టీ నుండి భారీ మెజార్టితో గెలుపొంది సత్తా చాటారు.



## పోస్టల్ బ్యాలెట్‌లోనుపై చేయి....

ఉమ్మడి వరంగల్ జిల్లాలో అధిక శాతం కాంగ్రెస్ పార్టి కి జై కొట్టారు. వరంగల్, మహబూబాబాద్ పార్లమెంట్ స్థానాల కు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకే పోస్టల్ బ్యాలెట్ లోనుపై చేయి సాధించారు. మహబూబాబాద్ పార్లమెంట్ లో పోస్టల్ బ్యాలెట్‌లో కాంగ్రెస్ పార్టి బలరాంనాయక్ కు 4269 ఓట్లు రాగా బిజేపి అభ్యర్థికి 1669, బీఆర్ఎస్ పా ర్టి కవిత కు 1193 వచ్చాయి. అదేవిధంగా వరంగల్ పార్లమెంట్ కు కాంగ్రెస్ పార్టి అభ్యర్థి కడియం కావ్య కు 5728 రాగా బిజేపి అభ్యర్థి ఆరూరి రమేష్ కు 5080 ఓట్లు , బీఆర్ఎస్ పార్టి అభ్యర్థి డాక్టర్ సుధీర్ కుమార్ కు 1213 ఓట్లు వచ్చాయి. దీంతో రెండు పార్లమెంట్ స్థానాల్లలో పోస్టల్ బ్యాలెట్ లోనే హస్తం హవా కొనసాగింది.







# ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు

### గంటల తరబడి నిరీక్షణ

### ఉచిత ప్రయాణంతో పెరిగిపోతున్న రద్దీ

వెంకటాపురం నూగూరు జూన్ 4 మేజర్ న్యూస్ సూర్య: ప్రయాణికులు తమ తమ గ్రామాల నుంచి ఇతరగ్రామాలకు ప్రయాణం చేయాలంటే సురక్షితమైన ప్రయాణం కోసం బస్సుల కోసం వేచి చూస్తున్నారు. గత ప్రభుత్వంలో ఉచిత బసు ప్రయాణం లేనందున ఆటోలు ఉండేవి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి మహిళలకు ఉచిత ప్రయాణం అమలులోకి రావడంతో ప్రజలు ఎక్కువ శాతం బస్సుల్లోనే ప్రయాణిస్తున్నారు. కానీ ఈ రోడ్డు మార్గాన ప్రయాణించాలంటే గంటల తరబడి వేచి ఉండాల్సిందే. వెంకటాపురం నుండి వాజేడు పేరూరువైపు మార్గాన దాదాపు 75 కిలోమీటర్ల ప్రయాణం. అంటే రాను పోను 150 కిలోమీటర్లు ఉన్న ఈ రోడ్డు మార్గానికి భద్రాచలండిపోకు చెందినవి ఒక బస్సు నడుస్తున్నాయి ఆ ఒక్క బస్సు 9 గంటలకు రాత్రి వెళుతుంది. దూరం ఎక్కువ బస్సులు తక్కువ కావడంతో ఎప్పుడు వస్తాయో ఎప్పుడు పోతాయో తెలియక బస్సు షెల్టర్ల వద్ద ప్రయాణికులు కాలయాపన చేస్తున్నారు. ప్రభుత్వం దృష్టి సారించి ఈ ప్రధాన రోడ్డు మార్గంలో ప్రయాణికులు అధికంగా ప్రయాణిస్తునందు వల్ల బస్సులు పెంచాలని ప్రజలు కోరుతున్నారు. అనుకున్న సమయంలో బస్సులు లేకపోవడంతో ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ మార్గంలో ప్రతి 1 .30 నిమిషాలకు బస్సు కల్పించాలని ప్రజలు కోరుతున్నారు. ముందే



ఎండకాలం కావడంతో బస్సులు కోసం వేచి చూసి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రజలు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. దీంతో పాటు బస్సు షెల్టర్ల వద్ద నీటి సౌకర్యం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వం, ఆర్టీసీ అధికారులు స్పందించి ఈ మార్గంలో బస్సులు ఎక్కువగా కల్పించాలని మండల ప్రజలు కోరుతున్నారు



## కారు అదుపుతప్పి చెట్టుకు ఢీకొని బాలుడు మృతి



తాడ్వాయి జూన్ 04మేజర్ న్యూస్ సూర్య: తాడ్వాయి నుండి మేడారం వైపు వెళ్లే దారిలో మంగళవారం తెల్లవారుజామున మహేంద్ర కారు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీ కొట్టింది. తెలిసిన వివరాల ప్రకారం ఈ ప్రమాదంలో శబరిష్ (9) మృతి చెందగా తండ్రి అమర్,బాబు తాత దర్శన్ కు తీవ్ర గాయాలు కాగా వరంగల్ ఆసుపత్రికి తరలించారు. హైదరాబాద్ కు చెందిన వీరు భద్రాచలం వెళ్లి తిరుగు ప్రయాణంలో సమ్మక్క సారలమ్మలను దర్శించుకోవడానికి వెళుతుండగా ఈప్రమాదం చోటు చేసుకుంది.హైదరాబాదులోని కొంగర అనే ప్రాంతానికి చెందిన తాళ్ల అమర్,లావణ్య దంపతులతో పాటు లావణ్య అక్క చెల్లెల కుటుంబాలు మూడు మొత్తం నాలుగు కుటుంబాల వారు అదివారం రాత్రి భద్రాచలం దైవదర్శనానికి వెళ్లారు. సోమవారం రాత్రి భద్రాచలం నుండి మేడారానికి బయలుదేరారు. మంగళవారం వేకువ జామున 3 గంటల ప్రాంతంలో తాడ్వాయి,మేడారం మార్గమధ్యలో అమర్ డ్రైవింగ్ చేస్తూ చెట్టుకు ఢీకొట్టాడు.ఈ సంఘటనలో ముందు చీట్ల కూర్చున్న అమర్ మూడవ కుమారుడు శబరిష్ మృతి చెందాడు.అమర్ కు తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన చికిత్సకు వరంగల్ ఆసుపత్రికి తరలించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.





## 6 గ్యారంటీలే బలరాం నాయక్‌ని గెలిపించాయి

ఇనుగుర్తి, జూన్ 4, మేజర్ న్యూస్ (సూర్య) : తెలంగాణ లోక్ సభ ఎన్నికల ఫలితాల్లో మానుకోట లోక్ సభ స్థానాన్ని హస్తం కైవసం చేసుకున్న సందర్భంలో ఇనుగుర్తి మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యకర్తలు బాణసంచాలను పేల్చి ఒకరికి ఒకరు స్వీట్లు తినిపించుకొని సంబరాలు జరుపుకున్నారు. అనంతరం గ్రామ పార్టీ అధ్యక్షుడు గంజి రాజేందర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఇంతటి ఘన విజయానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 6 గ్యారెంటీలు ప్రతి గడపకు చేరడం వల్లనే పోరిక బలరాం నాయక్ రెండు లక్షల పైచిలుకు ఓట్ల మెజారిటీతో తన ప్రత్యర్థి సీతారాం నాయక్ పై భారీ విజయాన్ని సాధించారని ఆనందం వ్యక్తం చేశారు. ఇప్పుడు మానుకోట జిల్లా మొత్తం హస్తం కైవసం అవడం సంతోషంగా ఉందని అన్నారు ఇంతటి విజయానికి కృషి చేసిన ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, మహబూబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భరత్ చందర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్నాల కట్టయ్య,కొట్టం మహేందర్,జాటోత్ రాంజీ నాయక్,వెంకన్నా తదితరులు పాల్గొన్నారు.

## జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అభిమానుల సంబరాలు



పెద్ద వంగర04 మేజర్ సూర్య న్యూస్: చిట్యాల లో జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ ఈరోజు పిఠాపురం నియోజకవర్గం లో గెలుపొందిన సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు మండలంలో ఈరోజు ఆంజనేయ స్వామి గుడిలో పూజ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ముఖ్య నాయకులు మరియు అభిమానులు కార్యకర్తలు ప్రజలు నాడు సంబరాలు చేసి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు తదితరులు పాల్గొన్నారు.

## వైస్ ఎంపీపీ రడం శ్రావ్య భరత్ ఆధ్వర్యంలో సంబరాలు



గీసుగొండ జూన్4 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో కడియం కావ్య భారీ మెజార్టీతో గెలుపు కైవసం చేసుకోవడంతో కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు వైస్ ఎంపీపీ రడం శ్రావ్య భరత్ ఆధ్వర్యంలో బాణ సంచా కాల్చి,స్వీట్లు పంచుకుని ఘనంగా సంబరాలు చేసుకున్నారు.కార్యక్రమంలో ఊకల్ గ్రామఎం .పి.టీ.సి వీరాస్వామి,ఉపసర్పంచ్ కుమారస్వామి, మాజీ సర్పంచ్ బోనాల అశోక్,సింగరి రాజ్ కుమార్,ఎన్నారెడ్డి,సుధాకర్ రెడ్డి,గజ్జిరవి, వీరాస్వామి, బోందాలు, కంబాల రాజు, పేర్లసాంబయ్య, శ్రవణ్, బాల రాజు, రంజిత్, అనిల్, పవన్ ,శివ ,విఠల్ ,రవికుమార్, జైచంద్ర చిరంజీవి, కళ్యాణ్,నిహర్,అరిస్టాటిల్,పవన్, నిహార్,లడ్డు,సారంగం పాల్గొన్నారు.

# ప్రతిభ చాటుతున్న నెక్కొండ హై స్కూల్ విద్యార్థి

### స్టాక్ హోమ్ జూనియర్ వాటర్ ప్రైజ్ ఇండియా పోటీలకి ఎంపిక

### విద్యార్థికి అభినందనల వెల్లువ

నెక్కొండ, జూన్ 04 మేజర్ న్యూస్ (సూర్య): ఉపాధ్యాయుల ప్రోత్సాహం ,తగిన తర్ఫీదు ,విద్యార్థుల్లో పట్టుదల ఉంటే గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు సైతం జాతీయ స్థాయిలో జరిగే పోటీల్లో రాణించగలుగుతారని నిరూపిస్తున్నాడు ఈ విద్యార్థి. నెక్కొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థి భట్టు నిఖిల్ వర్మ జూన్ 5 వ తేదీన ప్రఖ్యాత విద్యా సంస్థ ఐఐటి మద్రాసులో జరుగబోయే ఎస్ జే డబ్లు పి ఫైనల్ పోటీకి ఎంపికయ్యాడు.ఈ పోటీలకు దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి 400 మంది విద్యార్థులు పోటీపడగా తొలి రౌండ్ లో 25 మంది ఎంపికయ్యారు. రెండో విడతలో ఈ 25 మంది పోటీపడగా ప్రత్యేక పరీక్షలో దేశవ్యాప్తంగా 10 మంది విద్యార్థులను ఎంపిక చేసినారు. వీరిలో నెక్కొండకు చెందిన నిఖిల్ వర్మ ఉండడం విశేషం.ఈ



పోటీలో ఒక వేళ సత్తా చాటితే ఆగస్ట్ 24 నుండి 29 వరకు స్టాక్ హోమ్ లో జరిగే పోటీలకు భారత్ తరపున పాల్గొనే అరుదైన అవకాశం దక్కుతుంది.. ఐఐటి మద్రాస్ లో జరిగే పోటీలకు హాజరవుతున్న విద్యార్థి నిఖిల్ వర్మను అభినందిస్తూ పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఎం. రంగారావు ,గైడ్ టీచర్ పూస కిషోర్ శుభాకాంక్షలు తెలిపారు. నెక్కొండ విద్యార్థి జాతీయ స్థాయిలో పోటీ పడడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులతో పాటు పలు ఉపాధ్యాయ, విద్యార్థి సంఘాల నాయకులు మంగళవారం హర్షం వ్యక్తం చేశారు.

# అపూర్వ విజయం తెలుగుదేశం



## నాలుగో సారి ముఖ్యమంత్రిగా చంద్రబాబు

## పరకాల టిడిపి బాధ్యులు కందుకూరి నరేష్

ఆత్మకూర్ జూన్ 04, (సూర్య న్యూస్): తెలుగుదేశం పార్టీ అపూర్వమైన విజయంతో నాలుగోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్న నారా చంద్రబాబు నాయుడు కి పరకాల టిడిపి తరుపున పరకాల టిడిపి బాద్యులు కందుకూరి నరేష్ అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర ప్రజలు అరాచక పాలనకు అంతం పలుకుతూ, అభివృద్ధి పట్ల స్వేచ్ఛ పట్ల తమ ఆకాంక్షను తెలుపుతూ ఏకపక్షంగా తెలుగుదేశం పార్టీకి అపూర్వమైన విజయాన్ని అందించినందుకు ఆంధ్ర ప్రజలకు అభినందనలు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నామని, జాతీయ స్థాయిలో ఎన్నికల ఫలితాలను చూస్తే తెలుగుదేశం పార్టీ జాతీయ స్థాయిలో మళ్లీ చక్రం తిప్పబోతున్నదని, తెలుగుజాతికి మళ్లీ మంచి రోజులు రాబోతున్నాయని అంతా శుభం జరగబోతున్నదని తెలుస్తుంది. ఇప్పటికైనా అరాచకాన్ని అహంకారాన్ని అధికార శాశ్వతం అని నమ్మే రాజకీయ నాయకులు ఆ పంతాను వీడి ప్రజాస్వామ్యం విలువలు ప్రజల యొక్క మద్దతు అనేదే శాశ్వతం అనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని అది ఈ ఎన్నికల ఫలితాల ద్వారా తేటతెల్లమవుతున్నదని తెలియజేసుకుంటున్నాం. ఆంధ్రాలో తెలుగుదేశం యొక్క విజయం యొక్క ప్రభావం తెలంగాణలో ఉంటుంది. తెలంగాణలో సైతం తెలుగుదేశం మళ్లీ పుంజుకుంటుందని, తెలంగాణ అభివృద్ధి కోసం కూడా తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని తెలియజేస్తున్నాం. భావుద్వేగాలు రాజకీయ నాయకులు యొక్క స్వార్ధపు లక్ష్యాలను మాత్రమే వారికి సాధించి పెట్టాయి తప్ప ప్రజలకు ఉన్న ఒరిగింది ఏమీ లేదన్న విషయం ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలి. అభివృద్ధి తప్ప ఏది శాశ్వతం కాదు, భవిష్యత్ కి అభివృద్ధి ఒక్కటే మార్గం అన్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. కాబట్టి ప్రతి ఒక్క తెలుగు బిడ్డ ఈ విషయాన్ని అర్థం చేసుకొని ఆత్మ పరిశీలన చేసుకొని తెలుగుదేశం జెండా పూని అభివృద్ధికి అంకితం అయ్యి ఆత్మగౌరవం నిలబెట్టుకొని భవిష్యత్తును ఉనికిని కాపాడుకోవాల్సిందిగా ఈ సందర్భంగా అందరిని కోరుకుంటూన్నాము. ఏ పార్టీ అయినా గెలిచిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేసుకుంటూ ప్రజల మెప్పు కోసం ప్రజల మద్దతుతో ముందుకు నడవాల్సిన బాధ్యతను కూడా గుర్తెరిగి ప్రజలకు, సమాజానికి మేలు చేస్తారని ఆశపడుతున్నాం.

ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ కార్యదర్శి కేదాసి స్వామి, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్య నిర్వాహ కార్యదర్శి నల్ల రవి, ఆత్మకూరు మండలం అధ్యక్షుడు గోనె మధుకర్, మండల ప్రధాన కార్యదర్శి పెళ్లి రమణ పరకాల టౌన్, సీనియర్ ఎన్టీఆర్ అభిమాన నాయకుడు చిదూరల రామన్న, ఆంజనేయులు, జిల్లా తెలుగు యువత నాయకులు కొక్కర కొండ కుమారస్వామి, 11వ డివిజన్ ప్రెసిడెంట్ నీలం పరుశురాములు, బీసీ సెల్ కార్యదర్శి సిద్దోజు రాజమౌళి, రమేష్ కందుకూరి రాజమౌళి గీసుకొండ మండల ప్రెసిడెంట్ తాటి సాంబశివరావు, సాంబ రెడ్డి, ఎలుక సమ్మయ్య, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ అభిమానుల సంబరాలు



గీసుగొండ జూన్ 4 మేజర్ న్యూస్ (సూర్య): మండలం లోని పలు గ్రామాల్లో జనసేన చీఫ్ పవన్ కళ్యాణ్ అభిమానులు బాణసంచా కాల్చి,స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు.ఏపి అసెంబ్లీ ఎన్నికల్లో తమ నాయకుడు భారీ మెజారిటీతో గెలవడం సంతోషంగా ఉందని,కూటమి అధికారంలోకి రావడానికి పవన్ ప్రధాన పాత్ర పోషించాడని పేర్కొన్నారు.కార్యక్రమంలో మొగసాని శంకర్,మోర్తాల విరాట్,బిట్ల రాజు,పవన్ కళ్యాణ్ అభిమానులు తదితరులు ఉన్నారు.

## విద్యుత్ షాక్ తో పాడి గేదె మృతి...!



చెన్నారావుపేట జూన్ 4 (సూర్య మేజర్ న్యూస్): విద్యుత్ షాక్ తో పాడి గేదె మృతి చెందిన సంఘటన మండలంలోని జల్లి గ్రామ శివారులోని బంధం కుంట వద్ద మంగళవారం చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం... మంద రమేష్ అనే రైతుకు చెందిన పాడి గేదె గ్రామ శివారులోని బంధం కుంట వద్దకు మేత కోసం వెళ్ళింది. ప్రమాదవశాత్తు విద్యుత్ స్తంభానికి ఉన్న విద్యుత్ తీగ తెగిపడి ఉండడంతో ఆ తీగకు తగిలి పాడి గేదె విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందింది. వెంటనే విద్యుత్ ఏఈ జోగానంద్, పశు వైద్యాధికారి మంజీలాల్ కు సమాచారం అందించడంతో సంఘటన స్థలాన్ని వారు సందర్శించి పరిశీలించారు. అనంతరం పంచనామా నిర్వహించారు. పాడి గేదె విలువ సుమారు రూ. 85 వేల వరకు ఉంటుందని బాధిత రైతు మంద రమేష్ తెలిపాడు.

## బలరాం నాయక్ గెలుపు పట్ల కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

**బాణసంచా కాల్చిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్**

చెన్నారావుపేట జూన్ 4 (సూర్య మేజర్ న్యూస్): మహబూబాబాద్ కాంగ్రెస్ ఎంపీగా పోరిక బలరాం నాయక్ భారీ మెజార్టీతో గెలుపొందడం పట్ల కాంగ్రెస్ శ్రేణులు సంబరాలను నిర్వహించారు. మంగళవారం చెన్నారావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ బాణాసంచా కాల్చి సంబరాలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ ఎంపీగా బలరాం నాయక్ ను భారీ మెజార్టీతో గెలిపించినందుకు ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మొగిలి వెంకట్ రెడ్డి, సాదు మధుసూదన్ రెడ్డి, సిద్ధన రమేష్, తప్పట రమేష్, బండి హరీష్, మంద యాకయ్య గౌడ్, తాళ్లపెల్లి నరసయ్య, కుండె కుమారస్వామి, బొంత శ్రీను, జోరు వీరయ్య, చెవ్వ వెంకటేశ్వర్లు, గుగులోతు ఈర్య, లక్క రాజు, విజయ్, బానోతు రమేష్, తదితరులు పాల్గొన్నారు.



# నేడు ప్రపంచ పర్యావరణ దినోత్సవం...!

## నేటి నుండి జూన్ 12 వరకు క్లీన్ అండ్ గ్రీన్ వారోత్సవాలు

చెన్నారావుపేట జూన్ 4 (సూర్య మేజర్ న్యూస్): నేడు బుధవారం ప్రతి గ్రామపంచాయతీలో పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించాలని చెన్నారావుపేట ఎంపీడీవో గోవిందరావు, మండల పంచాయతీ అధికారి శ్రీధర్ రాజు, ఉపాధి హామీ ఎపిఓ అరుణలు మంగళవారం తెలిపారు. జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా పరిషత్ సీఈవోల ఆదేశాల మేరకు ప్రతి గ్రామపంచాయతీలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని, నేటి నుండి 12 వ తేదీ వరకు క్లీన్ అండ్ గ్రీన్ వారోత్సవాలను నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా గ్రామాలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ ప్రతిజ్ఞను నిర్వహించి ఉదయం 7 గంటల నుండి 9 గంటల లోపు ఫ్లెక్సీలతో మానవహారం లేదా ర్యాలీలను నిర్వహించాలన్నారు.

ఉదయం 10 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ కార్యక్రమం ఉంటుందన్నారు. అమృత్ సరోవర్ చెరువులు పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం ఆరు గ్రామాలలో క్లస్టర్ అధికారుల పర్యవేక్షణలో నిర్వహించడం జరుగుతుందన్నారు. 6 వ తేదీన గురువారం పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ రహిత గ్రామం సింగిల్ యూస్ ప్లాస్టిక్ వినియోగించకుండా ప్రచారం. గుడ్డ సంచులు, జనపనార సంచుల వినియోగం పై ప్రచారం.7వ తేదీన శుక్రవారం మొక్కలు నాటుట కోసం గుంతలు తీయుట, 8వ తేదీన శనివారం నాడెపు కంపోస్టు పిట్స్ గుర్తింపు కార్యక్రమం, రైతుల కోసం ప్రచారం. ప్రతి గ్రామంలో వర్మీ కంపోస్టు తయారుచేసి రైతులకు అమ్మడం ద్వారా ఆదాయం పెంపొందించడం. 9వ తేదీన ఆదివారం గ్రామీణ పారిశుద్ధ్య కార్యక్రమాలు, రోడ్లు శుభ్రం చేయుట. 10వ తేదీన సోమవారం అమృత్ సరోవర్ చెరువుల పరిసరాల పరిశుభ్రత గుంతలు తీసి మొక్కలు నాటే కార్యక్రమం. 11వ తేదీన మంగళవారం కొత్త మ్యాజిక్ సోక్ పిట్స్, కమ్యూనిటీ సోక్ పిట్స్ గుర్తింపు పని ప్రారంభించుట, ప్రతి గ్రామ పంచాయతీలో పాఠశాలలు, కార్యాలయాల పరిసరాలు శుభ్రం చేయటం, 12వ తేదీన బుధవారం పచ్చదనం పరిసరాల పరిశుభ్రత వారోత్సవాల ముగింపు కార్యక్రమం. మహిళలకు ముగ్గులు, రంగోలి పోటీలు. విద్యార్థులకు వ్యాసరచన, పెయింటింగ్ పోటీలు బహుమతి ప్రధానం. ప్రతి రైతు వేదిక లేదా గ్రామ పంచాయతీలో లేదా మండల కేంద్రంలో రైతులకు వర్మి కంపోస్టు అమ్ముటకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించుట. దాని ద్వారా వచ్చిన ఆదాయాన్ని ఎస్హెచ్జీలకు జమ చేయడం లాంటి కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు వారు వివరించారు.

# ఉపాధి హామీ పథకానికి నిధులు కేటాయించాలి




**బిల్లుల చెల్లింపులో ఆధార్ కార్డు లింక్‌తో కూలీలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు**

**కొత్తగా పని అడిగిన వారికీ జాబ్ కార్డులు ఇవ్వకుండా ఉన్నవారిని తీసివేస్తున్నారు**

**రోజు కూలి 600/- కు పెంచి కుటుంబానికి ఏడాదికి 200 పని దినాలు కల్పించాలి**

**న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో 5వ తారీఖున జరిగే ధర్నాను విజయవంతం చేయండి**

**పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు తుడుం వీరభద్రం**

బయ్యారం జూన్ 4 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా,బయ్యారం మండల కేంద్రంలో ఉపాధి హామీ కార్మికులతో,అఖిలభారత రైతుకూలి సంఘం మండల అధ్యక్షులు కామ్రేడ్ రామగిరి బిక్షం, పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు తుడుం వీరభద్రం మాట్లాడుతూ, వలస కూలీలను నివారించే లక్ష్యంతో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం గత యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చింది. కానీ పాలకులు ఈ పథకానికి తగినన్ని నిధులు కేటాయించకుండా,ఏటేటా నిధులో కోత విధించి నిర్వీర్యపరుస్తూ క్రమంగా ఈ పథకాన్ని రద్దు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని వారు విమర్శించారు. కొత్తగా పని అడిగిన వారికి జాబ్ కార్డులు ఇవ్వకుండా ఉన్నవారిని తీసివేస్తున్నారని చేసిన పనికి బిల్లులు,చెల్లింపులలో వారాల తరబడి నెలల తరబడి తీవ్రంగా జాప్యం జరుగుతుందని, బిల్లుల చెల్లింపులో ఆధార్ కార్డు లింక్ చేయడం సైట్ ఓపెన్ కావడం లేదని సాకుతో కూలీలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ప్రదేశంలో కనీస మరోసారి మౌలిక సౌకర్యాలు అందుబాటులో ఉండటం లేదని, రోజు కూలి 600/-కు పెంచి కుటుంబానికి ఏడాదికి 200 పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే వారానికి ఒకసారి బిల్లులు క్రమం తప్పకుండా చెల్లించాలని పని ప్రాంతంలో గడ్డపారులు పారలు టెంటు మెడికల్ కిట్టు సౌకర్యాలు దూరమైతే అదనంగా ఆటో చార్జీలు ఇవ్వాలని, మేట్లకు గౌరవ వేతనం యివ్వాలని ఈ పథకాన్ని పటిష్టపరిచి సక్రమంగా అమలు చేయాలంటే తగిన నిధులు కేటాయించాలని లోపాలను సరిచేసి రోజు కూలి పని దినాలను పెంచాల్సి అవసరం ఉందని ఉపాధి హామీ పథకాన్ని రక్షించుకునేందుకు తగిన కేటాయింపులు సౌకర్యాలు సాధించుకునేందుకు ఉపాధి కార్మికులు రేపు జరిగే ధర్నాలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు నేతకాని రాకేష్, కొదుమూరి నాగేశ్వరావు ,శేషు తదితరులు పాల్గొన్నారు.

---



## బ్రాహ్మణపల్లి గ్రామంలో బలరాం నాయక్ గెలుపు పట్ల సంబరాలు

గూడూరు జూన్ 4 మేజర్ న్యూస్ (సూర్య ): మహబూబాబాద్ కాంగ్రెస్ ఎంపీగా పోరిక బలరాం నాయక్ భారీ మెజార్టీతో గెలిచిన సందర్భంగా మంగళవారం మండలంలోని బ్రాహ్మణపల్లి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకులు బుడిగ సతీష్ నేతృత్వంలో మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ గెలుపు పట్ల సంబరాలు నిర్వహించారు నేషనల్ హైవే రోడ్ పై బాన సంచా పేల్చారు స్వీట్లు పంపిణీ చేశారు తదుపరి మహబూబాబాద్ కు బైక్ ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో మెరుగు మధు, భూపతి శ్రీను ,రమేష్, దొనికల కుమారస్వామి, గోపగాని రవి బొల్లి సారయ్య బత్తుల వివేక్ సురేష్ మహమ్మద్ అలీ యాక చారి మునేందర్ బాలు వీరన్న సోమ్లా మోహన్ కారింగుల శ్రీను ముల్కపురి సురేష్ గుర్రం ప్రభాకర్ రవి మరియు బ్రాహ్మణపల్లి కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏపీలో కూటమిజయంపై హర్షం

చిట్యాల, జూన్ 4 మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ శాసనసభకు జరిగిన ఎన్నికలలో టిడిపి, బిజెపి, జన సేన కూటమి అభ్యర్థులు విజయ సాధించడంపై టిడిపి నేతలు వ్యక్తం చేశారు. మంగళవారం మండల కేంద్రంలో టిడిపి జిల్లా నాయకులు కోడెల భద్రయ్య మాట్లాడుతూ ఏపీలో ఐదు సంవత్సరాల పాలనలో ముఖ్యమంత్రి జగన్ నిరంకుశ, అరాచక, దోపిడీ రివర్స్ పాలనకు ప్రజలు చరమగీతం పాడి వైసిపి పార్టీని ఈడ్చి కొట్టారని చెప్పారు. అన్ని వర్గాల ప్రజలు కూటమి పార్టీలను ఆదరించి సుపరి పాలన కోసం అఖండ మెజారిటీతో గెలిపించి వాళ్ళ కసిని నెరవేర్చుకున్నారని అన్నారు. ప్రజలు, ఉద్యోగుల ఆశీర్వాదంతో నాలుగో సారి ముఖ్య మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్న చంద్రబాబుకు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు దూడపాక సాంబయ్య, కొత్తూరి జయపాల్, సుబ్బారావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్‌ల సమస్యల పరిష్కరించాలి

**సమాచార, ప్రసారశాఖమంత్రి పొంగులేటికి టియుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా అద్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ విజ్ఞప్తి**



కురవి జూన్ 4 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా కురవిమండల కేంద్రములో భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామివారి దేవాలయంకు దర్శనార్థంవచ్చిన రాష్ట్ర సమాచార,ప్రసారశాఖలమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని, టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅద్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి జిల్లావ్యాప్తంగా ఉన్న జర్నలిస్ట్‌ల సమస్యలు పరిష్కరించాలని మంత్రి పొంగులేటి ని కోరారు.సానుకూలంగా స్పందించిన మంత్రి రాష్ట్రప్రభుత్వం జర్నలిస్ట్ ల డిమాండ్ లు, సమస్యల పరిష్కారం పట్ల ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేస్తుందని తెలిపారు. శ్రీనివాస్ సేవా సౌధం .అభినందించిన మంత్రి పొంగులేటి. జర్నలిస్ట్ నాయకునిగానే కాకుండా, సిహెచ్ శ్రీనివాస్ సామాజిక సేవాకార్యక్రమాలలోనూ చురుకైన పాత్రపోషిస్తారని ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్, కాంగ్రెస్ నాయకులు నూకల అభినవ్ రెడ్డిలు మంత్రి పొంగులేటికి వివరించగా సేవాసౌధం అంటూ ప్రశంసిస్తూ సేవా కార్యక్రమాలు అలాగే కొనసాగించాలంటూ టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅద్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ ను అభినందించారు. కార్యక్రమంలో టి యు డబ్ల్యు ఐజేయు కురవి మండల అధ్యక్షులు గుంటి సురేష్,మలిశెట్టి వేణు తదితరులు పాల్గొన్నారు.



## 3,50,000 మెజార్టీతో పోరిక బలరాం నాయక్ ఘనవిజయం

**బలరాం నాయక్ గెలుపును కాంక్షిస్తూ కౌంటింగ్ కేంద్రాల వద్ద సంబరాలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు**

బయ్యారం జూన్ 4 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాలోత్ కవితపై సుమారు 3,50,000 భారీ మెజారిటీతో గెలుపొందారు. ఓటమి భయంతో బిఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవిత ఓట్ల లెక్కింపు కేంద్రం నుండి మధ్యలోనే వెనుతిరిగి వెళ్ళిపోయింది. దీంతో మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ నాయకుల సంబరాలు అంబరాన్ని అంటాయి. జిల్లా అధ్యక్షులు భరత్ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంట్ పరిధి ఎమ్మెల్యేలు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఇచ్చిన హామిలను తప్పకుండా నెరవేరుస్తా

మొదటి నుంచి మహిళా సమస్యల కోసం
కడియం ఫౌండేషన్ ద్వారా పని చేశా

అర్బన్‌లో బిజేపి బలం ఉంటుందని
ప్రచారం జరిగిన కాంగ్రెస్ మెజార్టి సాధించింది

ఎంపిగా గెలిపించిన వరంగల్ పార్లమెంట్
ప్రజలకు పేరుపేరునా కృతజ్ఞతలు

వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య





హనుమకొండ సూర్య ప్రతినిధి, జూన్ 04, మేజర్ న్యూస్: సీఎం రేవంత్ రెడ్డి, ఎంపి అభ్యర్థిగా నేను ఇచ్చిన హామిలను తప్పకుండా నెరవేరుస్తానని వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య అన్నారు. పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య విజయం సాధించడం పై పార్టీ నాయకులు సంబరాలు జరిపారు. ర్యాలీ నిర్వహించి టపాసులు కాల్చారు. అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే , జయశంకర్ సార్ విగ్రహానికి , అమర వీరుల స్థూపం వద్ద పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కడియం కావ్య మాట్లాడుతూ ఎంపి ఎన్నికల ఫలితాలతో తాము ఊహించిన మెజారిటి రీచ్ అయినట్లు తెలిపారు. డాక్టర్‌గా పని చేసిన అనుభవం తనకు ఉందని చెప్పారు. ప్రజాప్రతినిధిగా మరింత రాణించడానికి దోహద పడుతుందని తెలిపారు. మొదటి నుంచి మహిళల సమస్యల కోసం కడియం ఫౌండేషన్ ద్వారా పని చేసినట్లు చెప్పారు. అర్బన్‌లో బిజేపికి బలం ఉంటుందని ప్రచారం జరిగినా కాంగ్రెస్ మెజార్టి సాధించిం దన్నారు. వరంగల్ అండర్ గ్రౌండ్ డ్రైనేజి ఎయిర్ పోర్టు పునరుద్దరణ , సమస్యల పరిష్కారం కోసం పని చేస్తానన్నారు.తనను ఎంపిగా గెలిపించినా వరంగల్ పార్లమెంట్ ప్రజలకు ఈ సందర్భంగా కడియం కావ్య పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్ రెడ్డి, కడియం శ్రీహరి, కె. ఆర్ నాగరాజు, గంఢ్ర సత్యనారాయణ రావు, మేయర్ గుండు సుధారాణి, డిసిపి అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు తీరును పరిశీలించిన సిపి

హనుమకొండ సూర్య ప్రతినిధి, జూన్ 4, మేజర్ న్యూస్: ఏనుమాముల మార్కెట్ లో జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని మంగళవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఓట్ల లెక్కింపు వేళ పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను కూడా పోలీస్ కమిషనర్ అధికారులతో పరిశీలించారు. ముఖ్యంగా బందోబస్తు విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి కనీస వసతులను ఏర్పాటు చేయాల్సిందిగా పోలీస్ కమిషనర్ అధికారులను ఆదేశించారు.









# భారీ మెజారిటీతో బలరాం నాయక్ గెలుపు

### కవితపై 3,50,358ఓట్ల మెజారిటీ తో గెలుపు

మహబూబాబాద్ ప్రతినిధి, జూన్4,మేజర్ న్యూస్(సూర్య): మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ జిల్లా కేంద్రం లోని సోషల్ వేల్ఫ ర్ హై



స్కూల్ లో నిర్వహించారు. ఉదయం 8 గంటల నుండి కౌంటింగ్ ప్రారంభం అయ్యింది. కౌంటింగ్ కు కోసం వచ్చిన ఏజెంట్లు ను పరిశీలించి పోలీసులు కౌంటింగ్ హాలులోకి వెళ్లారు.హాలు వద్దభద్రత ఏర్పాట్లను జిల్లా ఎస్పీ






సుధీర్ రాంనాథ్ కెకెన్ దెగ్గరుండీ పరిశీలించారు.

#### రౌండ్ రౌండ్‌కు కాంగ్రెస్ అభ్యర్థి ముందంజ

మహబూబాబాద్ లోక్సభ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో కైవసం చేసుకుంది. కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ మహబూబాబాద్ పార్లమెంట్ నుంచి ఘన విజయం సాధించారు. ఆయన తన సమీప ప్రత్యర్థి బీఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత పై 3,50,355 ఓట్ల మెజారిటీతో గెలిచారు. మొత్తం1108984 ఓట్లు మహబూబాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలో పోల్ కాగా 22 రౌండ్ల తో పాటు పోస్టల్ బ్యాలెట్ లను లెక్కించగా కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయక్ కు 612774,బీఆర్ ఎస్ అభ్యర్థి మలోత్ కవిత 263609,బిజెపి అభ్యర్థి సీతారాం నాయక్ కు 110444 ఓట్లు పొలయ్యాయి. మహబూబాబాద్ నుండి బలరాం నాయక్ గెలుపు ఖరారైంది.3,50,358 ఓట్లతో తన సమీప అభ్యర్థి మలోత్ కవితపై గెలుపొందారు.బలరాం నాయక్ కౌంటింగ్ ప్రారంభమైన తర్వాత తొలి రౌండ్ నుంచి ఆధిక్యంలో కొనసాగుతూ వచ్చారు. చివరికి భారీ మెజారిటీతో విజయం దక్కించుకున్నారు. ఇక్కడ బీజేపీ అభ్యర్థిగా బరిలో దిగిన అజ్మీరా సీతారాం నాయక్ మూడో స్థానానికి పరిమితమయ్యారు.కాంగ్రెస్ అభ్యర్థి ప్రతి రౌండ్ కు మెజార్టీ వస్తుండంతో బీఆర్ఎస్ అభ్యర్థి మలోత్ కవిత కౌంటింగ్ హాలు నుండి వెళ్లిపోయింది.కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపొందడం తో గెలుపు అంగీకార పత్రాన్ని ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అందజేశారు.

#### ఊరూరా సంబరాలు

కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ మహబూబాబాద్ పార్లమెంట్ లో 3,50,358 ఓట్ల భారీ మెజారిటీ తో గెలవడంతో పార్లమెంట్ సెగ్మెంట్ లలోని ఆయా నియోజకవర్గాలల్లోని ఊరూరా కాంగ్రెస్ కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు.



# ఘనంగా కాంగ్రెస్ విజయోత్సవ సంబరాలు



నెల్లికుదురుజూన్ 4 మేజర్ న్యూస్(సూర్య) మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్అభ్యర్థిగా పోటీ చేసిన పోరికబలరాం నాయక్ మంగళవారం జరిగిన ఓట్ల లెక్కింపులోమూడు లక్షల పైచిలుకు మెజారిటీతో విజయం సాధించారని మండల కేంద్రంలో గ్రామ శాఖ అధ్యక్షులు రత్నపురం యాకయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ విజయోత్సవ సంబరాలు బాణాసంచా కాల్చి మిఠాయిలు తినిపించుకొని ఘనంగా నిర్వహించారు.

అనంతరం వారు మాట్లాడుతూప్రజలఅభివృద్ధి అంటేనే కాంగ్రెస్ అనికాంగ్రెస్ ప్రభుత్వంలోనే ప్రజలు సుభిక్షంగా ఉంటారని అన్నారు.ఈ కార్యక్రమంలోబ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాదవ రెడ్డి,మాజీ జెడ్పిటిసి వెంకటేశ్వర్లు,జిల్లా యూత్ అధ్యక్షులు అయ్యప్ప రెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మరి కుంట మౌనేందర్,నెల్లికుదురు మాజీ ఉపసర్పంచులు గుండ్లపల్లి యాకయ్య,గంజి గోవర్ధన్,నిదానపల్లి ప్రవీణ్,ఓబీసీ మండలాధ్యక్షులు వరిపెల్లి పూర్ణచందర్,ఎస్సిసెల్ మండల అధ్యక్షులు జెల్ల యాకయ్య,మైనార్టీ మండల అధ్యక్షులుఎండి మౌలానా,వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు ,వార్డు సభ్యులు,మాజీ ఎంపీటీసీ గూగులోతునరేష్,నాయకులు పులి వెంకన్న ,మద్ది రాజేష్,ఆకులకొమురెల్లి,వర్రె అశోక్,సలుగు వీరేష్,యాదవ సంఘంమండల అధ్యక్షులు బొల్లు లింగమూర్తి ,కిషన్ నాయక్,బందారపు సుధాకర్,పెరుమాండ్ల జగన్,తదితరులు ఉన్నారు.



# రెండు ఇసుక లారీలు సీజ్

### ఎస్ఐ రవి కుమార్

మంగపేట, జూన్ 4, సూర్య(మేజర్ న్యూస్):అధిక లోడ్ తో ఇసుక రవాణా చేస్తున్న రెండు లారీలను సీజ్ చేసినట్టు మంగపేట ఎస్ ఐ గోదరి రవికుమార్ తెలిపారు. ఈ నేపథ్యంలో మండలంలోని కమలాపురంలో సోమవారం సాయంత్రం 7 గంటల ప్రాంతంలో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సాంబయ్య గూడెం ర్యాంపు నుంచి అధిక లోడుతో ఇసుక రవాణా చేస్తున్న రెండు లారీలను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్టు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ పరిమితికి మించి ఇసుక రవాణా చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యకు ధ్రువీకరణ పత్రం అందజేసిన ఎన్నికల అధికారులు



వర్ధన్నపేట.జూన్04(మేజర్ న్యూస్ సూర్య);వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి భారీ మెజారిటీతో గెలుపొందిన డాక్టర్ కడియం కావ్య గారికి జిల్లా కలెక్టర్ ప్రావిణ్య,ఎన్నికల అధికారులు ఫామ్ 22 ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అటవీ, పర్యాటక, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, శాసనసభ్యులు, రేవూరి ప్రకాష్ రెడ్డి , కడియం శ్రీహరి నాయిని రాజేందర్ రెడ్డి , కె ఆర్ నాగరాజు గండ్ర సత్యనారాయణ మేయర్ గుండు సుధారాణి వరంగల్ డిసిసి అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ గార్లు తదితరులు ఉన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ విజయం పై హర్షం వ్యక్తం చేస్తూ బాణాసంచా కాల్చి సంబరాలు




తొర్రూరు జూన్ 4.మేజర్ న్యూస్ ( సూర్య): పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ మూడో సారి విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఈరోజు తొర్రూరు లో బీజేపీ ఆధ్వర్యంలో సంబురాలు చేయడం జరిగింది.బీజేపీ తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ ఆధ్వర్యంలో స్థానిక గెస్ట్ హౌస్ వద్ద బాణాసంచాలు కాల్చి పెద్ద ఎత్తున సంబరాలుజ రుపుకున్నారు..ఈసందర్భంగా బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ మాట్లాడుతూ వరుసగా మూడు పర్యాయాలు విజయం సాధించడం చారిత్రాత్మక ఘట్టం అని, నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో ధేశం సుభిక్షంగా ఉంటుంది అని నమ్మి ప్రజలంతా బీజేపీ ని ఆదరించి మూడో సారి ప్రధానిగా నరేంద్ర మోడీ గారిని గెలిపించారనితెలిపారు..కాంగ్రెస్ పార్టీ బీజేపీ పై అబద్దాలు విష ప్రచారం చేసి రాజకీయ పబ్బం గడిపి ప్రజలను మోసం చేసి ఓట్లేయించుకున్నదని, విపక్షాలు ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసినా ప్రజలంతా మోడీ గారి నాయకత్వం పట్ల విశ్వాసాన్ని చాటారు అని తెలిపారు.ప్రదాని నరేంద్ర మోడీ గారు ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తారని తెలిపారు.బీజేపీ కి ఓటేసి ఆశీర్వదించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శులు కొలుపుల శంకర్,రచ్చ కుమార్, కస్తూరి పులేందర్,అలిసేరి రవిబాబు,పైండ్ల రాజేష్, గడల శేఖర్, గట్ల భరత్, కాగు నవీన్, గంధం రాజు,గట్టు రాంబాబు, విష్ణు వర్ధన్ చారి, సందీప్, కొండ యాకన్న,నూకల నవీన్, శివసాయి, శ్రీనాథ్, శివ, సురేష్, హరీష్,ఉదయ్, నాగేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ , ఓట్లు లెక్కింపు ప్రక్రియ నిర్వహణకు సహకరించిన

# ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు

### రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



హనుమకొండ సూర్య ప్రతినిధి, జూన్ 04, మేజర్ న్యూస్: వరంగల్ పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా పోలింగ్ , ఓట్లు లెక్కింపు ప్రక్రియ నిర్వహణకు సహకరించిన ప్రతి ఒక్కరికీ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ నియోజక పరిధిలో పాలకుర్తి, స్టేషన్ ఘన్పూర్, వరంగల్ పశ్చిమ, పరకాల, వరంగల్ తూర్పు, వర్ధన్నపేట, భూపాలపల్లి అసెంబ్లీ సెగ్మెంట్లకు చెందిన స్ట్రాంగ్ రూములను కేంద్ర ఎన్నికల కౌంటింగ్ అబ్జర్వర్లు బండారి స్వాగత్ రణవీర్ చంద్, రాజేష్ కుమార్, ఎన్నికలో పోటీ చేసిన అభ్యర్థులు, ఏజెంట్ల సమక్షంలో మంగళవారం ఉదయం 6 గం.లకు తెరవడం జరిగిందని తెలిపారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఉదయం 8 గం.లకు పోస్టల్ బ్యాలెట్ ల లెక్కింపు, ఈ వి ఎం ల లెక్కింపు చేపట్టడం జరిగిందని, ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా నిర్వహించుటకు కౌంటింగ్ పరిశీలకులుగా వరంగల్ తూర్పు, వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట, భూపాలపల్లి అసంబ్లీ సెగ్మెంట్లకు బండారి స్వాగత్ రణవీర్ చంద్, పాలకుర్తి, స్టేషన్ ఘన్పూర్, పరకాల అసంబ్లీ సెగ్మెంట్లకు రాజేష్ కుమార్ ల ఆధ్వర్యం లో తొలి రౌండ్ లెక్కింపు నుండి గెలుపొందిన అభ్యర్థికి ధృవ పత్రం అందజేసే వరకు వెన్నంటే ఉండి సమీక్షించడం జరిగిందని పేర్కొన్నారు. అదేవిధంగా పర్యవేక్షిస్తూ రౌండ్ రౌండ్ కు తగు సలహాలు సూచనలు ఇస్తూ తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి పరిశీలకులు వివరించడం జరిగిందని, కౌంటింగ్ ముగిసిన తర్వాత తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి తగు సూచనలు చేయడం జరిగిందన్నారు. వినియోగించిన ఈ వి ఎం లను, వివి ప్యాట్ లను వాటి నుండి ఓటు వేయడం ద్వారా లభించిన ఓటు స్లిప్పులను విడదీసి పోలింగ్ కేంద్రాల వారిగా ఆయా నియోజకవర్గంలోని స్ట్రాంగ్ రూముల్లో భద్రపరిచేందుకు పటిష్ఠ పోలీస్ ఎస్కార్ట్, బందోబస్తు నడుమ తరలించినట్లు ఆమె పేర్కొన్నారు. మంగళవారం జరిగిన లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా ఏలాంటి ఇబ్బంది లేకుండా సజావుగా జరగడం చాలా సంతోషమని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలు నిర్వహణకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ జారీ చేసినప్పటి నుండి లెక్కింపు ప్రక్రియ ముగిసే వరకు ఏడు అసంబ్లీ సెగ్మెంట్ల జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, సహాయ ఉఎన్నికల అధికారులు, విధులు నిర్వహించిన సిబ్బంది, ప్రజలను, జిల్లా యంత్రాంగం సలహాలు, సూచనల సమాచారం ఎప్పటికప్పుడు ప్రజలకు చెరవేసిన మీడియా ప్రతినిధులను ఆర్ ఓ, కలెక్టర్ ప్రావీణ్య అభినందించారు. ఈ కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి, హనుమకొండ, జనగామ జిల్లాల కలెక్టర్లు భవేశ్ మిశ్రా, సిక్తా పట్నాయక్, షేక్ రిజ్వాన్ బాషా, వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా , జిడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాఖేడే అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, సంధ్యారాణి, డిసిపిలు, రెవిన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ విజయ చందర్ రెడ్డి

పరకాల, జూన్ 04, మేజర్ న్యూస్: కరీంనగర్ ఎంపిగా బండి సంజయ్ కుమార్ భారీ మెజార్టితో గెలు పొందడం పట్ల హర్షం వ్యక్తం చేస్తు మంగళవారం విజయ శోభయాత్రలో హుజురాబాద్ నియోజకవర్గ ప్రభారి , బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి పాల్గొని బండి సంజయ్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట బిజేపి నేతలు పాల్గోన్నారు.







## వీరభద్రస్వామి ఆలయంలో మంత్రి పూజలు

కురవి జూన్ 4, మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రము వీరభద్రస్వామి ఆలయాన్ని మంగళవారం ఉదయం సందర్శించారు.ఆయన సతీమణి పొంగులేటి మాధురితో కలిసి ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ సకాలంలో వర్షాలు కురిసి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని స్వామి వారిని ప్రార్థించినట్లు తెలిపారు.కార్యక్రమంలో డోర్నకల్ ఎమ్మెల్యే రాంచందర్ నాయక్, మానుకోట ఎమ్మెల్యే మురళి నాయక్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు వెన్నం శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు నూకల అభినవ్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు అంబటి వీరభద్రం పాల్గొన్నారు.

## పులిగిల్ల గ్రామంలో దర్జాగా దౌర్జన్యంగా

# పోచమ్మ కుంట చెరువులో మట్టి దందా



అడ్డుకున్న గ్రామస్తుడు ఇనగాల సాంబయ్య

అయినా ఆగని మట్టి దందా

ఆర్ అండ్ బి రోడ్డు కాంటాక్ట్ పనులకు మట్టి తరలింపు

బడా నాయకుడి అండదండలతోనే మట్టి దందా

భూగర్భ జలాలు అడుగంటి

పోయేలా పది ఫీట్ల లోతు తీస్తున్న మట్టి





పరకాల రూరల్ జూన్ 4 మేజర్ న్యూస్: నడికుడ మండలం పులిగిల్ల గ్రామ పోచమ్మ కుంట (తుమ్మలకుంట) చెరువులో దర్జాగా దౌర్జన్యంగా ఆర్ అండ్ బి రోడ్డు కాంట్రాక్టర్ అక్రమ మట్టి దందా గత నాలుగు రోజులుగా నిర్వహించడం జరుగుతున్నది. చెరువులో జెసిపి లారీల సహాయంతో మట్టి తీసి పరకాల మండలం మలకపేట శివారు నుండి నడికుడ మండలం నార్లపురం వరకు ఆర్ అండ్ బి రోడ్డు సొంత కాంట్రాక్టు పనులకు రోడ్డుకు ఇరువైపులా యదేచ్ఛంగా పోయడం జరుగుతున్నది. గత నాలుగు రోజుల నుండి అక్రమ మట్టి తరలిస్తూ ఉంటే గ్రామస్తుడు అయిన ఇనగాల సాంబయ్య అడ్డుకోగా అక్రమ మట్టి దందా ఆపడం లేదు అంటూ సాంబయ్య మీడియాను సంప్రదించడం జరిగింది. మీడియా ముఖంగా సాంబయ్య మాట్లాడుతూ పులిగిల్ల గ్రామంలో గత నాలుగు రోజులుగా పోచమ్మ కుంట చెరువులో మట్టి తీసి ఆర్ అండ్ బి రోడ్డు కాంట్రాక్టు పనులకు పోయడం జరుగుతున్నదని చెరువులో భూగర్భ జలాలు అడుగంటి పోయే విధంగా సుమారు 10 ఫీట్ల లోతు మట్టి తీసి చెరువును మొత్తం గుంతలమయం చేయడం జరుగుతున్నదని మా చెరువులో ఇంత లోతు మట్టి తీయద్దు అని అడ్డుకున్న కూడా ససేమి అంటూ నా మాట లెక్క చేయకుండా దౌర్జన్యంగా దర్జాగా మట్టి తీసి కాంట్రాక్టర్ సొంత ఆర్ అండ్ బి రోడ్డు కాంట్రాక్టు పనులకు వాడుకోవడం జరుగుతున్నదని జిల్లా కలెక్టర్ స్పందించి అక్రమ మట్టి దందా చేస్తున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకొని తీసిన మట్టికి భారీ జరిమానా విధించి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని సాంబయ్య మీడియా ముఖంగా తెలియజేశారు. అధికార పార్టీ బడా నాయకుడి ఎండ దండలతోనే అక్రమ మట్టి దందా నిర్వహిస్తున్నట్లు పలువురు గ్రామస్తులు వాపోతున్నారు. చరవాణి ద్వారా సదరు కాంట్రాక్టర్ మాట్లాడుతూ అవును అన్ని అనుమతులు ఉన్నాయి మీకు కావాలంటే వచ్చి జిల్లా కేంద్రంలోని ఇరిగేషన్ ఈ ఈ వద్ద చూసుకోండి అనుమతి పత్రాలు మీకు ఇవ్వవలసిన అవసరం లేదు అంటూ చెరువులో అడ్డుకున్న సాంబయ్య పై సీఐ ఏసీపీల తో మాట్లాడుతున్నానంటూ అతడి సంగతి చెప్తానంటూ అన్ని అనుమతులు ఉండి అందరి అండదండలతోనే మట్టి తీస్తున్నానంటూ దురుసుగా మాట్లాడడం జరిగింది. ఇరిగేషన్ జిల్లా అధికారి సునీత ను చరవాణి ద్వారా వివరణ కోరగా చరవాణి స్పందించలేదు.

## టిడిపి అభిమానుల సంబురాలు



మంగపేట, జూన్ 4, సూర్య(మేజర్ న్యూస్):ఆంధ్రప్రదేశ్ ఎన్నికల ఫలితాలలో టిడిపి కూటమి ఘనవిజయం సాధించిన సందర్భంగా మంగపేట మండలంలోని రాజుపేటలో టిడిపి పార్టీ అభిమానులు టపాసులు పేల్చి, పసుపు రంగు పూసుకుని ఘనంగా సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఒకరికి ఒకరు స్వీట్లు తినిపించుకుని శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## కడియం కావ్య గెలుపుతో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

చిట్యాల, జూన్ 4 మేజర్ న్యూస్: వరంగల్ పార్లమెంట్ కు జరిగిన ఎన్నికల ఫలితాలలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన కడియం కావ్య గెలుపొందడంపై మండల కేంద్రంలో హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం బాణసంచ కాల్సి సీట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలను ప్రజలు ఆదరించి మహిళా ఎంపీ అభ్యర్థిని గెలిపించడం శుభ పరిణామం అన్నారు. ఎంపీ అభ్యర్థిగా గెలిపిందించడంపై వరంగల్ పార్లమెంటు పరిధిలోని నియోజకవర్గాల ప్రజలకు శ్రీదేవి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుమ్మడి సత్యం, కొక్కుల సదానందం, గంగాధరి రవీందర్, చిలుముల రాజమౌళి, బుర్ర మల్లేష్, ఆకుల ఆదిరెడ్డి, ఆకుల రవీందర్, సర్వ శరత్, యూత్ టౌన్ అధ్యక్షులు అల్లం రాజు, ఉయ్యాల రమేష్, ఈగ కోటేశ్వర్, ఎండి నాసర్, కొత్తూరు రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యేను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

వర్దన్నపేట జూన్04( మేజర్ న్యూస్ సూర్య): వరంగల్ పార్లమెంట్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య గెలుపు కోసం క్రియాశీలక వర్ధన్నపేట నియోజకవర్గ గత అసెంబ్లీ ఎలక్షన్లో కంటే పార్లమెంట్ ఎన్నికల్లో మెజారిటీ తీసుకురావడంలో పాత్ర పోషించిన వర్ధన్నపేట శాసనసభ్యులు విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు₹ కి మరియు టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావుకు 14వ డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ మరియు డివిజన్ నాయకులు, కార్యకర్తలతో కలిసి పూలమాల వేసి ఘనంగా శాలువాతో సత్కరించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే ఎంపీ డాక్టర్ కడియం కావ్య గెలుపు కోసం అహర్నిశలు కష్టపడిన వర్ధన్నపేట నియోజకవర్గ నాయకులకు కార్యకర్తలందరికీ ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేయటం జరిగింది.



# వెంకటాపురం మండలంలో బలరాం నాయక్ గెలుపు పట్ల సంబరాలు

వెంకటాపురం నూగూరు జూన్ 4 మేజర్ న్యూస్ (సూర్య ) మహబూబాబాద్ కాంగ్రెస్ ఎంపీగా పోరిక బలరాం నాయక్ భారీ మెజార్టీతో గెలిచిన సందర్భంగా మంగళవారం మండలంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ నేతృత్వంలో మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ గెలుపు పట్ల సంబరాలు నిర్వహించారు అంబేద్కర్ సెంటర్లో బాన సంచా పేల్చారు స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు చిడెం మోహన్ రావు మండల ఉపాధ్యక్షులు మన్యం





సునీల్ భద్రాచలం బీబ్లకు అధ్యక్షులు చిడెం సాంబశివరావు (శివ) ధనపనేని నాగరాజు రమేష్ బాబు పల్నాటి ప్రకాష్ రావు సత్యనారాయణ మురళిమండల కాంగ్రెస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.



## కావ్య గెలుపును కాంక్షిస్తూ 36811ఓట్ల మెజారిటీ ఇచ్చిన నియోజకవర్గ ఓటర్లు

### నియోజకవర్గంలో ఫలించని సైలెంట్ ఓటింగ్

### మూకుమ్మడిగా బీజేపీ అభ్యర్థికి ఓట్లు వేసిన బీఆర్ఎస్ నేతలు

### అయినా ఫలితం శూన్యం

### మరోసారి ఆరూరిని కనికరించని వర్ధన్నపేట ఓటర్లు

వర్ధన్నపేట.జున్04(మేజర్ న్యూస్ సూర్య): వరంగల్ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య బిజెపి అభ్యర్థి ఆరూరి రమేష్ బీఆర్ఎస్ అభ్యర్థి సుధీర్ కుమార్ పై విజయం సాధించింది వర్ధన్నపేట నియోజకవర్గ ఓటర్లు గత ఎమ్మెల్యే ఎన్నికల్లో ఎమ్మెల్యే కిఆర్ నాగరాజు ఇచ్చిన మాదిరిగానే 36811ఓట్ల మెజారిటీ కడియం కావ్యకు ఇచ్చారు బిఆర్ఎస్ పార్టీ సైలెంట్ ఓటింగ్ విధానంతో బిఆర్ఎస్ శ్రేణులు విశ్వప్రయత్నాలు చేసినప్పటికీ ఫలితం శూన్యం రెండు దఫాలు ఎమ్మెల్యే గా పోటీ చేసి ఎన్నికైన తరువాత మూడవ సారి ఎమ్మెల్యే గా పోటీ చేసి ఓడిపోయి మళ్లీ బీజేపీ అభ్యర్థి గా వరంగల్ ఎంపీగా పోటీచేసిన కనికరించని వర్ధన్నపేట ప్రజానీకం కాంగ్రెస్ పార్టీ అమలుచేస్తున్నా పథకాలను చూసి మార్పునే కోరుకున్న వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలు.

# మానుకోట గడ్డమీద భారీ మెజారిటీతో బలరాముడు

**బిఆర్ఎస్ పార్టీ అయినా ప్రత్యర్థి మాలత్ కవితపై 3,49,028 ఓట్లతో భారీ మెజారిటీ తో గెలుపు**

**మూడో స్థానంతో సరిపెట్టుకున్న బిజెపి అభ్యర్థి అజ్మీర సీతారాం నాయక్**



మహబూబాబాద్, టౌన్, జూన్ 04, మేజర్ న్యూస్ (సూర్య):మహబూబాబాద్ పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో మంగళవారం జరిగిన లోకసభ ఫలితాలలో 22 రౌండ్లు జరగగా ప్రతి రౌండ్లో భారీ మెజారిటీతో ముందు సాగుతూ 22 రౌండ్లు ముగిసే సరికి కాంగ్రెస్ పార్టీ లోక్ సభ అభ్యర్థి పోరిక బలరాం నాయక్(612350) ఓట్లు రాగా, బిఆర్ఎస్ పార్టీ సిట్టింగ్ అభ్యర్థి అయినా మాలోత్ కవిత(2,63,322)పై 3,49,028 ఓట్ల భారీ మెజారిటీతో మానుకోట గడ్డపై కాంగ్రెస్ జెండాను ఎగురవేసి తన సత్తాను చాటాడు. మూడవ స్థానంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విజయనికి సహకరించిన ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, ఏడు నియోజకవర్గాల ఎమ్మెల్యేలకు, సోషల్ మీడియా వాలంటీర్లకు, నా విజయానికి కృషిచేసిన సిపిఐ, సిపిఎం నాయకులకు మా కుటుంబ సభ్యులమంతా అందరికీ రుణపడి ఉంటామని తనను భారీ మెజారిటీతో గెలిపించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతూ మేము ఏదైతే 6 గ్యారంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చామో అవి నెరవేర్చే విధంగా ముందుకు సాగుతానని ప్రజలకు హామీ ఇస్తున్నానన్నారు, భారీ మెజారిటీతో తనను గెలిపించిన వారికి ఏ సమయంలోనైనా ఆపదలో ముందుంటానన్నారు. అనంతరం ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ చేతుల మీదుగా డిక్లరేషన్ ఫామ్ ని అందుకున్నారు. బలరాం నాయకుని గెలుపుతో పట్టణంలోని పెద్ద ఎత్తున బాణా సంచాలు కాల్చుకుంటూ విజయోత్సవ ర్యాలీగా పట్టణంలో బయలుదేరారు. ఈ విజయోత్సవ ర్యాలీలో ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, సిపిఐ సిపిఎం నాయకులు, ప్రజలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# జాతీయ లోక్ అదాలత్ విజయవంతానికి అందరి సహకారం అవసరం

### జిల్లా న్యాయమూర్తి టి కన్నయ్య లాల్




ములుగు, సూర్యప్రతినిధి జూన్ 4 (మేజర్ న్యూస్) : ఈనెల 8న నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరి సహకారం అవసరమని జిల్లా సీనియర్ న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి టి కన్నయ్య లాల్ అన్నారు. జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ఉద్దేశించి విలేకరులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ గౌరవ జాతీయ, రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థల ఆదేశాలను అనుసరించి ములుగు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ శనివారం జాతీయ లోక్ అదాలత్ ను ములుగు జిల్లా కోర్టులో నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాము అని శ్రీ.టి. కన్నయ్య లాల్, సీనియర్ సివిల్ జడ్జి కమ్ కార్యదర్శి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, ములుగు తెలియజేశారు. కక్షిదారులు తమ కేసులను రాజీ కుదుర్చుకోవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో రాజీపడదగు క్రిమినల్, సివిల్ కేసులు, భూ తగాదాల కేసులు, మోటార్ వెహికిల్ యాక్సిడెంట్ కేసులు, వివాహ, కుటుంబ తగాదా కేసులు, బ్యాంకు, చెక్ బౌన్స్, ఎలక్ట్రిసిటీ, చిట్ ఫండ్, డిజాస్టర్ మేనేజ్మెంట్ కేసులు, ఇన్సూరెన్స్ కేసులు, ఎక్సైజ్ కేసులు, విద్యుత్ చోరీ, కన్స్యూమర్ ఫోరమ్ కేసులు, ట్రాఫిక్ ఈ-ఛాలన్ కేసులు, ప్రీ- లిటిగేషన్ కేసులు, ఇతర రాజీపడదగు కేసులను ఇరుపక్షాల అంగీకారంతో పరిష్కరించుటకు సిద్ధంగా ఉన్నామని తెలియజేయచున్నాము . జాతీయ లోక్ అదాలత్ లో రాజీపడదగు కక్షిదారులు తమ తమ కేసుల వివరాలను సంబంధిత కోర్టులలో తెలియపరిచి, రాజీ కుదుర్చుకుని, కోర్టుల చుట్టూ తిరగకుండా ప్రశాంతమైన జీవనాన్ని కొనసాగించాలని తెలియజేస్తున్నాము. రాజీపడదగు కక్షిదారులు తమ న్యాయవాదులతో కోర్టులకు నేరుగా హాజరు కావాలని తెలియజేస్తున్నాము. ఈ జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయుటకు గాను ఇప్పటికే పోలీసు అధికారులతో, పబ్లిక్ ప్రాసిక్యూటర్లతోనూ, ఎక్సైజ్ శాఖ అధికారులతో, ఇన్సూరెన్స్ అధికారులతోనూ, న్యాయవాదులతోనూ, బ్యాంకు, చిట్ ఫండ్ మేనేజర్లతో వేరు వేరు సమావేశాలు నిర్వహించి, అధిక కేసుల పరిష్కార దిశగా చర్యలు చేపట్టాం. ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ఇప్పటివరకు మన ములుగు జిల్లా వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ లో గుర్తించబడిన కేసులలో మొత్తం- 332 పెండింగ్ కేసులను పరిష్కరించుటకు సిద్ధముగా ఉన్నామని తెలియజేస్తున్నాము. వీటిలో ఇప్పటివరకు -332 కేసులలోని కక్షిదారులకు నోటీసులు జారీ చేసి రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేశాం. వీటిలో క్రిమినల్ - 155 , ఎన్.ఐ.యాక్ట్ -45, ఎం.ఎ.సి.టి-20 , వివాహ సంబంధిత -57, అదర్ సివిల్ -45 ఈ-పెట్టీ కేసులు -10, ప్రీ-లిటిగేషన్ బ్యాంకు/బి ఎస్ ఏన్ ల్ -117జిల్లా వ్యాప్తంగా ఈ కేసులను పరిష్కరించుటకు 3 బెంచీలను ఏర్పాటు చేయడము జరిగింది. ఈ జాతీయ లోక్ అదాలత్ విజయవంతం చేయడంలో వివిధ జిల్లాల పోలీస్ అధికారులు, ప్రభుత్వ శాఖల అధికారులు, న్యాయవాదుల పాత్ర మరియు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్ర అనిర్వచనీయం. లోక్ అదాలత్ పట్ల ఎటువంటి సలహాలకైననూ, సందేహాలకైననూ, ఏదేని న్యాయసహాయంకు అయిననూ న్యాయసేవాధికార సంస్థ ను ఆశ్రయించి, ఉచిత న్యాయ సలహాలు, సూచనలు పొందవలసిందిగా తెలియజేస్తున్నాము.